# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

సోమవారం | 12 ఆగస్టు 2024 | పేజీలు 8


# రైలు ఢీకొని తండ్రి సహా.. ఇద్దరు కూతుళ్ళు మృతి..

### తల్లి కళ్ళముందే చెల్లాచెదురైన భర్త పిల్లల మృతదేహాలు..

### గౌడవెళ్ళి రైల్వేస్టేషన్‌లో కీమెన్‌గా పనిచేస్తున్న కృష్ణ..

### మేడ్చల్ రాఘవేంద్ర కాలనీలో అలుముకున్న విషాదచాయలు..



ట్రాక్‌లో చెల్లాచెదురుగా పడిపోయిన మృతుల దేహాలు..

రైలు ప్రమాదంలో మృతిచెందిన తండ్రి కూతుళ్ళు..




**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఆగష్టు 11:** ఓవైపు పట్టాల మీద వేగంగా దూసుకొస్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు..! ఇంకోవైపు అదే పట్టాలపై ఆదమరిచి ఆడుకుంటున్న ఇద్దరు చిన్నారులు.. వారికి కొద్దిదూరంలో తండ్రి.. రైలుని చూడకుండా కేరింతలు కొడుతున్న కన్నబిడ్డలపైకి మృత్యువు దూసుకొస్తోందని గమనించాడు. వారిని కాపాడేందుకు విశ్వప్రయత్నం చేసినా మృత్యువును అడ్డుకోలేకపోయాడు. పిల్లలతో సహా తానూ ప్రాణాలు కోల్పోయిన ఈ దుర్ఘటనతో స్థానికులను కంటతడి పెట్టించింది.. హైదరాబాద్ శివారు మేడ్చల్ గౌడవెల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన ఘోర రైలు ప్రమాదంలో తండ్రి, ఇద్దరు కూతుళ్లు దుర్మరణం చెందారు. రైలును గమనించకుండా పట్టాలపై ఉన్న సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ బి.సాయి ఈశ్వర్ గౌడ్, మృతుల కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం..! మేడ్చల్ పట్టణం రాఘవేంద్రనగర్ కాలనీలో నివాసముండే టి.కృష్ణ(38) రైల్వేలో కీమ్యాన్‌గా పనిచేస్తున్నాడు. కృష్ణకు భార్య కవిత, ఇద్దరు కూతుళ్లు వర్షిత(10) వరణి(7) ఉన్నారు. ఆదివారం పాఠశాలకు సెలవుకావడంతో ఇద్దరు పిల్లలు కృష్ణతో పాటు సరదాగా రైల్వే స్టేషన్‌కు వస్తామని చెప్పారు. కాదనలేక భార్యతో పాటు ఇద్దరు పిల్లల్ని మేడ్చల్ సమీపంలోని గౌడవెళ్లి రైల్వేస్టేషన్‌కు తీసుకొచ్చారు. కృష్ణ ట్రాక్ పనుల్లో నిమగ్నమ య్యాడు. అప్పటివరకూ రైల్వే ట్రాక్‌కు కొద్దిదూరంలో ఉన్న చిన్నారులిద్దరూ ట్రాక్ మీదకొచ్చి ఆడుకుంటున్నారు. ఇదే సమయంలో అదే ట్రాక్ మీదకు రాయలసీయ ఎక్స్‌ప్రెస్ వేగంగా దూసుకురావడాన్ని వారు గమనించలేదు. పిల్లలు ఉన్న వైపు రైలు రావడాన్ని గమనించిన కృష్ణ వారిని కాపాడేందుకు పరుగెత్తుకు వచ్చినా లాభం దక్కలేదు. ముగ్గుర్ని ఢీకొట్టింది. ఈ ధాటికి కృష్ణ మృతదేహం నుజ్జయిపోంది. వారిని కాలు పూర్తిగా తెగిపోయి తలకు గాయాలై అక్కడికక్కడే మృతిచెందగా..! వర్షిత తీవ్ర గాయాలపాలై మరణించింది. ఈ ఘటన జరిగినప్పుడు భార్య కొద్దిదూరంలోనే ఉంది. కళ్లముందే భర్త, తన ఇద్దరు కూతుళ్లు దుర్మరణం చెందడంతో గుండెలు బాదుకుంటూ కన్నీరు పెట్టుకోవడం అందర్నీ కంటతడి పెట్టించింది. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను ఆసుపత్రికి తరలించారు.

## దుబాయ్ నుంచి గోల్డ్ స్మగ్లింగ్ ..


## శంషాబాద్ ఎయిర్ పోర్టులో వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్ పెన్ పవర్:విదేశాల్లో చవకగా దొరికే బంగారాన్ని వివిధ మార్గాల్లో స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేటుగాళ్లు నానాపాట్లు పడుతున్నారు. అధికారులు కళ్లుగప్పి దుబాయ్? నుంచి హైదరాబాద్?రే బంగారాన్ని తీసుకొచ్చేందుకు యత్నించిన ఓ వ్యక్తిని ఎయిర్

-2 లో



అమ్మవారికి నైవేద్యంగా బోనమెత్తిన మహిళలు..



# బంగారు మైసమ్మ తల్లికి.. ఘనంగా బోనాలు..

- అమవారి సన్నిధిలో ఓవైపు బోనాల సంబరాలు.. మరోవైపు 11వ వార్షికోత్సవం వేడుకలు..
- బోనాలకి హాజరైన ఐశ్వర్యాంబిక తపోవనం త్రిశక్తి పీఠం శ్రీ శ్రీ శ్రీ శ్యక్తానందగిరి స్వామి..
- హాజరైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి..



ముఖ్య అతిథులు..



బౌరంపేట్ బంగారు మైసమ్మ అమ్మవారి స్వరూపం..



**దుండిగల్, పెన్ పవర్, ఆగష్టు 11:** హైదరాబాద్‌లో ఆషాఢమాసం బోనాలు ముగిసాయి.. గ్రామాల్లో శ్రావణమాసం బోనాల సంబరాలు మొదలయ్యాయి.. ఈ శ్రావణమాసం బోనాలు తెలంగాణ వ్యాప్తంగా పల్లె పల్లెల్లో ఘనంగా నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారం.. ఒక్కో గ్రామంలో ఒక్కో అమ్మవారకి ఈ శ్రావణమాసంలో


-2లో

## సిరిసిల్ల నుంచి రాష్ట్రాలకు 'హర్ ఘర్ తిరంగా' జెండాలు

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్

-2లో

# బంగారు మైసమ్మ తల్లికి..ఘనంగా బోనాలు..





- మొదటి పేజి తరువాయి

బోనాలు చెల్లిస్తారు.. ఒకచోట ముత్యాలమ్మ తల్లి, మరోచోట పోచమ్మ, మారమ్మ,బంగారు మైసమ్మ, ఇలా వివిధరకాల పేర్లతో పిలవబడే..! అమ్మవారికి శ్రావణమాసం బోనాలు నైవేద్యంగా సమర్పిస్తారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌లో శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి 11వ వార్షికోత్సవం మరియు ఆలయ బోనాల పండుగలో ఐశ్వర్యాంబిక తపోవనం త్రిశక్తి పీఠం శ్రీ శ్రీ శ్రీ శ్యక్తానందగిరి స్వామి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పీ.వివేకానంద ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.. ఈ సంబరాలకు పలువురు ప్రజాప్రతినిధులు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. అమ్మవారి కృప అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## షూలో గోల్డ్ స్మగ్లింగ్ .. శంషాబాద్ ఎయిర్ పోర్టులో వ్యక్తి అరెస్ట్

- మొదటి పేజి తరువాయి

ఫోర్టు అధికారులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే..

దుబాయ్ నుంచి హైదరాబాద్? కు విమానంలో వచ్చిన ఓ వ్యక్తిని శంషాబాద్లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (RGIA)లో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (DRI) హైదరాబాద్ జోనల్ యూనిట్ అరెస్టు చేసింది. EK-528 విమానంలో అంతర్జాతీయ అరైవల్ హాల్ నుంచి హైదరాబాద్ కు వచ్చిన ప్రయాణికుడి బూట్లు, వీపుకు తగిలించుకునే లగేజీ బ్యాగ్?ను అధికారులు స్కాన్ చేయగా దాదాపు కిలోన్నర బంగారం బయటపడింది. నిందితుని నుంచి మొత్తం 1390.850 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ రూ.1.06 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు అంచనా వేస్తున్నారు. కస్టమ్స్ యాక్ట్ 1962 నిబంధనల ప్రకారం నిందితుడిని అరెస్టు చేసినట్లు DRI అధికారులు తెలిపారు

# సిరిసిల్ల నుంచి రాష్ట్రాలకు 'హర్ ఘర్ తిరంగా' జెండాలు

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్

**హైదరాబాద్ పెన్ పవర్:** హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కోసం తెలంగాణలోని సిరిసిల్ల నుంచి దేశంలో పలు రాష్ట్రాలకు జాతీయ జెండాలను సరఫరా చేస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి తెలంగాణ తపాలా సర్కిల్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ (సీపీఎంజీ) పీవీఎస్ఎన్ రెడ్డి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో కేంద్ర మంత్రిని ఆయన కలిసి జాతీయ జెండాను అందజేశారు. తెలంగాణ తపాలా సర్కిల్ ద్వారా ఇప్పటికే 6.38 లక్షల జాతీయ జెండాలను అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాలకు సరఫరా చేసినట్లు ఈ సందర్భంగా కిషన్‌రెడ్డికి వివరించారు. ఆగస్టు 15న దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విక్రయాల కోసం రాష్ట్రంలోని 6,267 పోస్ట్ ఆఫీసుల్లో జాతీయ జెండాలను అందుబాటులో ఉంచామన్నారు. వివిధ రాష్ట్రాలకు మువ్వన్నెల జెండాలను సరఫరా చేస్తున్నందుకు సీపీఎంజీని కిషన్‌రెడ్డి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 3 లక్షల జాతీయ జెండాల ఆర్డర్ వచ్చినట్లు తెలంగాణ తపాలా శాఖ వర్గాలు తెలిపాయి.



కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి జాతీయ జెండాను అందజేస్తున్న చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ పీవీఎస్ఎన్ రెడ్డి

# జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభల సన్నాక సమావేశం

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్ ,ఆగస్టు 11** జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహాసభల సన్నాక సమావేశాన్ని జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కుషాయిగూడ ఇండస్ట్రియల్ లోని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యాలయంలో నిర్వహించామని జిల్లా కోశాధికారి జెన్ని తెలియజేశారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ముప్ప శ్రీనివాస్ మరియు రాష్ట్ర నాయకులు ఆనంద్ కుమార్ గార్లు విచ్చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలను మేడ్చల్ జిల్లా కమిటీ నిర్వహిస్తున్నందుకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మహాసభల నిర్వహణ ద్వారా జిల్లావ్యాప్తంగా జనవిజ్ఞాన వివిధ ఉద్యమం విస్తరించేలా ప్రణాళికలతో ముందుకెళ్లాలని వారు సూచించారు ఈ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుండి 350 మంది డెలిగేట్స్ హాజరవుతారని ఈ మహాసభల్లో గత రెండు సంవత్సరాలుగా జన విజ్ఞాన వేదిక చేసిన కార్యక్రమాలపై




సమీక్షించుకుంటామని అనంతరం నూతన రాష్ట్ర కమిటీ ని ఈ మహాసభలకు హాజరైన డెలిగేట్స్ ద్వారా ఎన్నుకుంటారని వారు తెలియజేశారు

ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలను సెప్టెంబర్ 14 & 15 తేదీల్లో అణుపురం కమ్యూనిటీ హాల్, డాక్టర్ ఎస్ రావు నగర్ లో నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు ఈ మహాసభల సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో, కళాశాలల్లో, సెమినార్లు, వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, సైన్స్ ప్రదర్శనలు వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారు తెలియజేశారు ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న జనవిజ్ఞాన వేదిక నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఈ మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు ఏ సన్నాహక సమావేశానికి జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు సిహెచ్ ప్రభాకర్, శివప్రసాద్, అండాలి, దుర్గా చారి, సోమయాచారి, దినేష్, జి శంకర్ పటేల్ నర్సింలు మరియు కీసర, మల్కాజ్గిరి, కాప్రా మండల కమిటీల నాయకులు పాల్గొన్నారు

# వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలి : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ




హైదరాబాద్ పెన్ పవర్: కేరళ రాష్ట్రం వయనాడ్ లో ఇటీవల సంభవించిన ప్రకృతి విలయం తీవ్ర నష్టం కలిగించిందని ఈ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ కేంద్రాన్ని డిమాండ్ చేసారు. సీపీఐ పార్టీ వయనాథ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ముప్పు ప్రాంతాలను సందర్శన కార్యక్రమంలో అయన పాల్గొన్నారు. ముప్పు ప్రాంతాలను పరిశీలించారు. ప్రమాద ఘటనలో దాదాపు 416 మంది ప్రాణ నష్టం జరిగితే అందులో 47 మంది సీపీఐ నాయకులను కోల్పోవడం జరిగిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వయనాథ్ సంఘటన బాధాకరంగా ఉందన్నారు. శనివారం రోజున ప్రధాని మోదీ వయనాడ్ జిల్లాను సందర్శించారని, దాన్ని స్వాగతిస్తున్నామని , కానీ బాధితులకు కావాల్సినవి తెలుసుకొని ఉంటే బాగుండేదన్నారు. కేవలం సందర్శనకు పరిమితం కాకుండా బాధితులకు అండగా నిలబడే విధంగా సహాయం చేస్తే బాగుండేదని నారాయణ విజ్ఞప్తి చేసారు. ఎల్ 3 నిబంధనలను అమలు చేసి దానితోపాటు వయనాడ్ ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్ చేసారు. బాదితులను దాదాపు 13 శిబిరాలుగా ఏర్పాటు చేసి, వారికి కావాల్సినటువంటివి అందిస్తున్నామన్నారు. బాధితులు స్టవ్, కుక్కర్, మిక్సీ, ఐరన్ బాక్స్ కావాలని అడగడంతో ఇప్పించామని తెలిపారు. వీటితో పాటు ఇప్పటికే ఆంధ్ర రాష్ట్రం నుంచి నిత్యవసర సరుకులు, బట్టలు కూడా వయనాడ్ కు చేరుకున్నాయని, త్వరలోనే వాటిని బాధితులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం సాయి కుమార్, నాయకులు సాదిక్, అయ్యప్ప, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీకే మూర్తి, సిపిఐ వయనాడ్ జిల్లా కార్యదర్శి, ఐఎల్ రాష్ట్ర సభ్యులు ఈజె బాబు, ఏబి చరియన్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వివేక్‌పై అనుచిత పోస్టులు..బీఆర్ఎస్ లీడర్‌పై కేసు



మంచిర్యాల: చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడుతున్న బీఆర్ఎస్ నేత గోగుల రవీందర్ పై చెన్నూర్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.దళిత ఎమ్మెల్యేను దూషించడం బీఆర్ ఎస్ నేతలకు అహంకార ధోరణికి పరాకాష్ట అన్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ప్రతిష్టను దెబ్బతీసేలా పోస్టులు పెట్టిన బీఆర్ఎస్ నేత గోగుల రవీందర్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ధరణి ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్‌గా డాక్టర్ మహేష్




**హైదరాబాద్ పెన్ పవర్:** ధరణి ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్‌గా డాక్టర్ కొనగాల మహేష్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఉద్యోగుల కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కొనగాల మహేష్ మాట్లాడుతూ.. ధరణి పేరుతో కేసీఆర్ కుటుంబ సభ్యులు భూములు దోచుకున్నారన్నారు. కానీ, ధరణి ఉద్యోగులు మాత్రం కేసీఆర్ పాలనలో 11 నెలల జీతాలు లేక పస్తులు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ఖజానా నుంచి ఒక్కొక్క ఉద్యోగి పేరిట రూ. 29 వేలు చెల్లించగా, థర్డ్ పార్టీ ఏజెన్సీ ద్వారా కేవలం రూ. 12 వేలు మాత్రమే జీతాలుగా చెల్లించారన్నారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు కాగానే ఫిబ్రవరి మాసంలో 9 నెలల పెండింగ్ జీతాల బకాయిలను ఒకేసారి చెల్లించామన్నారు.

ధరణి రిజిస్ట్రేషన్లు, ప్రజాపాలన దరఖాస్తులు, ధరణి స్పెషల్ డ్రైవ్ అప్లికేషన్లు, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ధరణి ఉద్యోగులను గత ప్రభుత్వం విస్మరించిందన్నారు. డ్యూటీలో చనిపోయిన ఉద్యోగులకు కనీస సాయం అందించలేదన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు కూడా మంజూరు చేయలేదన్నారు. ఇంత అమానవీయంగా కేసీఆర్ ప్రభుత్వం ధరణి ఉద్యోగులతో వ్యవహరించిందన్నారు. భవిష్యత్ లో ధరణి ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ధరణి ఉద్యోగ సంఘ నాయకులు పురుషోత్తం, శివ, హిమేష్? తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లాలో రైలు ప్రమాదం.. ముగ్గురు మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లాలో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌడవెల్లీ సమీపంలో రైలు ఢీకొని ముగ్గురు మృతి చెందారు. మృతులు పట్టణంలోని రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన కృష్ణ, ఆయన ఇద్దరు కుమార్తెలు వర్ష, వర్షిణిగా గుర్తించారు.

కృష్ణ రైల్వే లైన్‌మెన్‌గా పని చేస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో పిల్లలు ఆడుకుంటారనే ఉద్దేశ్యంతో తన వెంట తీసుకొచ్చాడు. కృష్ణ ట్రాక్ పనుల్లో నిమగ్నమై ఉండగా.. పిల్లలు ట్రాక్‌కు అటు ఇటు మారుతూ ఆడుకుంటున్నారు. అదే సమయంలో ట్రాక్‌పైకిట్రైన్ రావడంతో వారిని కాపాడబోయి ఆయన ప్రాణాలు కోల్పోయాడు. అభం శుభం తెలియని చిన్నారులు ప్రాణాలు కోల్పోవడంతో అక్కడ విషాధచాయలు అలుముకున్నాయి. పిల్లల వయస్సు 5 నుండి 6 సంవత్సరాల మధ్య ఉంటుందని స్థానికులు చెప్తున్నారు.

## సాగర్‌కు పోటెత్తిన పర్యాటకులు.. భారీగా ట్రాఫిక్ జామ్.. పట్టించుకోని పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎగువ నుంచి వస్తున్న వరద నీటితో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు జలకళ సంతరించికుంది..దీంతో పర్యాటకులు పోటెత్తారు. ఆదివారం సెలవు రోజుకావడంతో సాగర్ డ్యాం,పరిసర ప్రాంతాల ప్రకృతి అందాలను తిలకించేందుకు పర్యాటకులు భారీగా వచ్చారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ క్లియర్ చేయకుండా పోలీసులు చోద్యం చూస్తున్నారని పర్యాటకులు, స్థానికులు అంటున్నారు. ప్రాజెక్టు వద్ద, విద్యుత్ కేంద్రం వద్దకు కేవలం పోలీసుల కుటుంబ సభ్యులు, బంధువుల వాహనాలు మాత్రమే పంపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వందల కిలోమీటర్ల నుంచి వచ్చిన వాహనాలను అనుమతించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. మీడియాను కూడా లోనికి రానివ్వడం లేదు. దీంతో పర్యాటకులు పిల్లలతో సహా ఎండలో భారీ ట్రాఫిక్ తో ఇబ్బందులు పడుతున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే పోలీసులు బూతులు తిడుతున్నారని పర్యాటకులు మండిపడ్డారు.

# నెమలి కూర ఎలా వండాలి.. వీడియో పోస్ట్ చేసిన యూట్యూబర్.. అరెస్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:**రాత్రికి రాత్రే సెలబ్రిటీ కావాలి..డబ్బులు, పేరు సంపాదించాలి అని యూట్యూబర్లు చేస్తున్న ఆగడాలు అంతా ఇంతాకావు..రీల్స్ చేయడమనేది కొందరికి ఒక హాబీ అయితే..కొందరికి పేరు కావాలి.. డబ్బు కావాలి. దీనికోసం ఎలాంటి పనులు చేయడానికైనా సిద్ధపడుతున్నారు.. టాలెంట్ ను నిరూపించుకోవడం మంచిదే.. పదిమందితో గ్రేట్ అనిపించుకోవాలని ఎవరికైనా ఉంటుంది.. కానీ లిమిట్స్ దాటి ఓవర్ చేస్తే.. ఇది గో ఇలా పోలీసు బాస్ లతో మర్యాదలు తప్పవుమరీ.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఓ యూట్యూబర్ .. వ్యూస్ లైకుల కోసం ఏం పనిచేశాడో తెలిస్తే .. మీరు ఔరా! అనాల్సిందే..



రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందని ఓ యూట్యూబర్ ప్రణయ్ కుమార్.. %ాతీఱ ు౮% పేరుతో యూట్యూబ్ ఛానల్ రన్ చేస్తున్నాడు.. సోషల్ మీడియాలో ఇతడి చానల్ కు , వీడియోలకు మంచి ఫాలోవర్స్ కూడా బాగానే ఉన్నారు.. అయితే ప్రణయ్ కుమార్ కాస్త లిమిట్ దాటి ఏకంగా నెమలి కూర సాంప్రదాయబద్ధంగా ఎలా వండాలో జనాలకు నేర్పుతూ ఓ వీడియోను షేర్ చేశారు. దీంతో ఈ న్యూస్ బాగా వైరల్ అయింది. ఏ కోడి కూరో.. మటన్ కూరో అయితే ఇంత గందరగోళం ఉండేది కాదు.. కానీ జాతీయ పక్షి నెమలి కూర వంటకం అని పోస్ట్ చేయడంతో వీడియో చూసిన వారంతా ముక్కున వేలేసుకున్నారు.. జాతీయ పక్షిని పట్టడమే నేరం..అదీ కూరం వండటంఏంటీ..ప్రణయ్ కుమార్ ఇంత సాహసం చేశాడేంటీ.. ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.. ఈ విషయం పోలీసు బాస్ లకు తెలిసింది.. రంగంలోకి దిగిన ఫారెస్ట్ అధికారులు ప్రణయ్ కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు. వండిన నెమలి కూరను స్వాధీనం చేసుకున్నారు.

అయితే ప్రణయ్ కుమార్ నెమలి కూర వీడియో, అదుపులోకి తీసుకోవడం పై ఎఫ్ ఆర్వో కల్పనా దేవి స్పందిస్తూ.. ఇదంతా వట్టిదే.. ప్రణయ్ కుమార్ యూట్యూబ్ లో వ్యూస్ కోసం యూట్యూబ్ లో అప్ లోడ్ చేశానని చెబుతున్నాడు.నెమలి కూర అని పెట్టుకోవడం నేరం.. అయినా స్వాధీనం చేసుకున్న కూరను ల్యాబ్ టెస్ట్ కు పంపి స్తున్నామని క్లారిటీ ఇచ్చారు.

# యూట్యూబ్ మాజీ సీఈవో సుసాన్ మృతి బాధ కలిగించింది: కేటీఆర్

- అమెతో పలు సందర్భాలలో మాట్లాడటం ద్వారా ఎంతో నేర్చుకున్నానన్న కేటీఆర్
- సుసాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నానన్న కేటీఆర్
- రెండేళ్లుగా ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతూ సుసాన్ మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:**యూట్యూబ్ మాజీ సీఈవో సుసాన్ వోజిస్కీ మరణం బాధ కలిగించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ట్వీట్ చేశారు. అత్యంత డైనమిక్‌గా ఉండే సుసాన్ ఎంతో తెలివైన వారన్నారు. ఆమెతో పలు సందర్భాలలో మాట్లాడటం ద్వారా ఎంతో నేర్చుకున్నట్లు సిరిసిల్ల ఎమ్మెల్యే తెలిపారు. సుసాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులు, స్నేహితులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గతంలో ఆమెను కలిసిన ఫొటోను ట్వీట్ చేశారు. 56 ఏళ్ల సుసాన్ రెండేళ్లుగా ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఇంటర్నెట్‌ను రూపొందించడంలో, గూగుల్ చరిత్రలో ఆమె విశేష పాత్ర పోషించారు. 1990లో గూగుల్‌లో తన కెరీర్‌ను ప్రారంభించి... యూట్యూబ్ సీఈవో అయ్యారు. 2014 నుంచి 2023 వరకు సీఈవోగా ఉన్నారు.

# ఫోన్ హ్యాక్ అయింది... నాకు ఎవరూ ఫోన్ చేయకండి

**తన ఫోన్, వాట్సాప్ హ్యాక్ అయ్యాయన్న సుప్రియాసూలే**
**ఎక్స్ వేదికగా వెల్లడించిన లోక్ సభ సభ్యురాలు**
**పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడి**



**హైదరాబాద్ పెన్ పవర్:** తన ఫోన్, వాట్సాప్ హ్యాక్ అయ్యాయని, కాబట్టి ఎవరూ తనకు ఫోన్ చేయవద్దని ఎన్సీపీ (శరద్ పవార్) ఎంపీ సుప్రియా సూలే ఆదివారం సూచించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'ముఖ్యగమనిక: నా ఫోన్, వాట్సాప్ హ్యాక్ అయ్యాయి. దయచేసి నాకు ఎవరూ కాల్ చేయవద్దు. మెసేజ్ చేయవద్దు. ఇందుకు సంబంధించి తాను పోలీసులకు ఫిర్యాదు చేశాను' అని ట్వీట్ చేశారు. ఫోన్, వాట్సాప్ హ్యాక్ కావడంతో ఆమె ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసినట్లు సుప్రియా సూలే సన్నిహితులు చెబుతున్నారు. సుప్రియా సూలే మహారాష్ట్రలోని బారామతి నుంచి ఎంపీగా ఉన్నారు. శరద్ పవార్ కూతురు. ప్రస్తుతం ఎన్సీపీ (శరద్ పవార్) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు.

# కర్ణాటకలో ఏపీఎస్ఆర్టీసీ బస్సు బోల్తా

- **బాగేపల్లి మండలం చుండూరు వద్ద ప్రమాదం**
- **బస్సు బెంగళూరు నుంచి పుట్టపర్తి వస్తుండగా ప్రమాదం**
- **గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలింపు**




**హైదరాబాద్ పెన్ పవర్:** కర్ణాటకలో ఏపీఎస్ఆర్టీసీ బస్సు బోల్తా పడింది. బాగేపల్లి మండలం చుండూరు వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఈ బస్సు బెంగళూరు నుంచి పుట్టపర్తి వస్తుండగా ప్రమాదం జరిగింది. ప్రమాదంలో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. గాయాలపాలైన వారిని స్థానికులు సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలియగానే పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు.

# బహ్రెయిన్ జైల్లో సిరిసిల్ల వాసి... కేంద్రమంత్రికి కేటీఆర్ లేఖ



**పాస్‌పోర్ట్ పోగొట్టుకొని బహ్రెయిన్ జైల్లో మానువాడ నర్సయ్య**
**నర్సయ్యకు అండగా ఉంటానని కేటీఆర్ హామీ**
**భారత్‌కు రప్పించేందుకు కృషి చేస్తానని వెల్లడి**

**హైదరాబాద్ పెన్ పవర్:** బహ్రెయిన్ జైల్లో చిక్కుకుపోయిన సిరిసిల్ల జిల్లాకు చెందిన మానువాడ నర్సయ్యను స్వదేశానికి తీసుకు రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రి ఎస్ జైశంకర్‌కు లేఖ రాశారు. జిల్లాకు చెందిన తంగళ్ల పల్లి మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన 62 ఏళ్ల నర్సయ్య పాస్‌పోర్ట్ పోగొట్టుకొని బహ్రెయిన్‌లో చిక్కుకుపోయారు. నర్సయ్యకు అండగా ఉంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఆయనను భారత్‌కు రప్పించేందుకు కృషి చేస్తానన్నారు. నర్సయ్యను తీసుకువచ్చేలా విదేశాంగ శాఖతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ చూపాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కార్యాలయానికి కూడా కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. బహ్రెయిన్ బీఆర్ఎస్ పార్టీ ఎన్నారై విభాగం, బీఆర్ఎస్ ఎన్నారై విభాగం సమన్వయం చేసుకొని విడుదలకు సహకరించాలని సూచించారు.

# బొగ్గు తీసుకెళ్తున్న గూడ్స్ రైల్లో పొగలు.. వ్యాగన్‌లో బొగ్గు బూడిదైంది



**హైదరాబాద్ పెన్ పవర్:** జగిత్యాల జిల్లా లింగంపేటలో బొగ్గుతో వెళ్తున్న గూడ్స్ రైల్లో పొగలు చెలరేగాయి. రామగుండం నుంచి నిజామాబాద్ వైపు బొగ్గుతో వెళ్తున్న గూడ్స్ రైల్లో ఈ ప్రమాదం జరిగింది. పొగలు వస్తున్నట్లు గుర్తించి..లింగంపేట రైల్వే స్టేషన్ లో రైలును నిలిపివేశారు అధికారులు. రైల్లోని ఒక వ్యాగన్ లో బొగ్గు బూడిదగా మారినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న రైల్వే అగ్నిమాపక సిబ్బంది రైల్వే స్టేషన్ చేరుకున్నారు. పొగలను ఆర్పివేశారు. ప్రమాదానికి గల కారణాలపై విచారిస్తున్నారు. వ్యాగన్ లోని బొగ్గులపై వస్తున్న పొగలను నీళ్లు చల్లి ఆర్పారు.

## బీజేవైఎం జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ గా నూకల నవీన్.

బీజేవైఎం మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయ జనతా యువ మోర్చా ( బీజేవైఎం) జిల్లా కాలేజీ అవుట్ రీచ్ కన్వీనర్ గా తొర్రూరు పట్టణానికి చెందిన నూకల నవీన్ యాదవ్ ను నియామకం చేసినట్లు బీజేవైఎం మానుకోట జిల్లా అధ్యక్షుడు సిరికొండ సంపత్ తెలిపారు. మానుకోట జిల్లా కేంద్రంలో నూతన జిల్లా కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది అని,దీనిలో భాగంగానే తొర్రూరు పట్టణానికి చెందిన నూకల నవీన్ యాదవ్ ను నియామకం చేసినట్లు తెలిపారు. నూకల నవీన్ యాదవ్ 2018నుండి ఏబీవీపి కార్యకర్త,2019నుండి బీజేపీ లో చేరి బూత్ కమిటీ అధ్యక్షులు గా,బీజేవైఎం తొర్రూరు అర్బన్ ప్రధాన కార్యదర్శి గా పనిచేశారు. ఈసందర్భంగా నూకల నవీన్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు భాద్యతలను అప్పగించిన బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,మండల నాయకులకు దన్యవాదాలు తెలియజేశారు. కాలేజీ విద్యార్థులలో బీజేపీ సిద్దాంతం, ప్రధాని నరేంద్ర మోడీ గారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేసి వారిని పార్టీ కి ఆకర్షితులయ్యే విధంగా పనిచేసి బీజేపీ పార్టీ పటిష్టత కోసం మరింత పట్టుదలతో క్రృషి చేస్తానని తెలిపారు.

# స్థానిక ఎన్నికలపై కమిషన్ ఎఫెక్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** సుప్రీంకోర్టు సూచనల మేరకు ట్రిపుల్ టెస్ట్ నిర్వహించి నివేదిక ఇవ్వనున్న ప్రస్తుత బీసీ కమిషన్ గడువు ఈ నెలాఖరుతో ముగియనున్నది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వీలైనంత త్వరగా నిర్వహించడానికి కొత్త కమిషన్ వేయడం కంటే ప్రస్తుతం ఉన్న బీసీ కమిషన్ గడువును మరికొంత కాలం పొడిగిస్తేనే సాధ్యమవుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.



కొత్త బీసీ కమిషన్ నియామకం జరిగి, వారు బీసీ రిజర్వేషన్లపై అధ్యయనం చేయడం, సుప్రీంకోర్టు ట్రిపుల్ టెస్ట్ తీర్పుపై అవగాహన ఏర్పర్చుకోవడం, నివేదిక తయారీ, సంప్రదింపులు తదితర అంశాల ప్రక్రియ పూర్తి కావడానికి నెలల సమయం పడుతుంది. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాల్సి ఉన్నందున ప్రస్తుతం ఉన్న కమిషన్ గడువును పొడిగించడమే ఉత్తమమని నిపుణు లు సూచిస్తున్నారు. ప్రస్తుత కమిషన్ ద్వారా ట్రిపుల్ టెస్ట్ నివేదిక తెప్పించుకొని వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని బీసీ సం ఘాలు డిమాండ్ చేస్తున్నాయి. త్వరగా ఎన్నికలు నిర్వహించి పాలనను గాడిలో పెట్టాలని మాజీ ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. వెంటనే ఎన్నికలు నిర్వహించి, కేం ద్రం నుంచి నిధులను సాధించుకొని స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని సూచిస్తున్నారు.

**ఇప్పటికే అధ్యయనం చేసిన కమిషన్**

ప్రస్తుత బీసీ కమిషన్ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లపై ఇతర రాష్ట్రాల్లో పర్యటించిన ఆయాచోట్ల చేపట్టిన విధానాలు, ఎదురైన అనుభవాలు, ఇబ్బందులను తెలుసుకొన్నది. ఆయా రాష్ట్రాల బీసీ కమిషన్లు, ముఖ్యమంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులతోనూ భేటీ అయి, వివిధ అంశాలను అధ్యయనం చేసింది. రాష్ట్రంలోనూ వివిధ బీసీ కుల సంఘాల నేతలతోనూ సమావేశమైంది. బీసీ సామాజిక వర్గాలకు చెందిన మేధావులు, ఉన్నత విద్యావంతులు, వివిధ శాఖల అధికారులతో అనేక సమావేశాలు నిర్వహించింది. రాష్ట్రంలో ట్రిపుల్ టెస్ట్ నిర్వహించడానికి సన్నాహాలనూ పూర్తి చేసింది. సమగ్ర అవగాహనతో ప్రస్తుత కమిషన్ సిద్ధంగా ఉన్నది.

ఈ కమిషన్ ట్రిపుల్ టెస్ట్ నివేదిక ఇవ్వడానికే కనీసం రెండు నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత దానిని ప్రభుత్వం ఆమోదించడం, సుప్రీంకోర్టుకు ని వేదించడం, తదితర ప్రక్రియ పూర్తి కావడాని కి మరికొంత సమయం పడుతుంది. అయితే ఈ నెలాఖరుతో ప్రస్తుత కమిషన్ గడువు ము గియనున్నది. ప్రభుత్వం కొత్త బీసీ కమిషన్‌ను నియమిస్తే కొన్ని నెలల సమయం పడుతుందని, దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో అసాధ్యమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**లికేంద్ర ఆర్థిక సంఘం నిధుల నిలిపివేత**

జడ్పీ, మండల పరిషత్ పాలకవర్గాల పదవీకాలం ఇప్పటికే ముగిసింది. ఫిబ్రవరిలోనే పంచాయతీల పాలకవర్గం సమయం ముగిసింది. సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ఆర్థిక సంఘం రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులను ఇప్పటికే నిలిపివేసింది. కొత్త కమిషన్ వేస్తే ఇంకా ఆలస్యమై ఇప్పట్లో నిధులు రావడం కష్టమేనని నిపుణులు చెప్తున్నారు. ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతమున్న కమిషన్ గడువును మరికొంత కాలం పొడిగించి వెంటనే నివేదిక తెప్పించుకొని ఎన్నికలు నిర్వహించాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

## ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలి..




**హైదరాబాద్ పెన్ పవర్:**యువత ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలని, స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కాయంజల్ మున్సిపాలిటీ మునగనూరు లో స్వయం ఉపాధి కోసం నూతనంగా పీపుల్స్ మెగా మార్ట్ సూపర్ మార్కెట్ ను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధితో వివిధ వ్యాపార రంగాలలో రాణించి, ఉపాధి కల్పించే విధంగా ముందుకు సాగాలని వ్యాపార నిర్వాహకులకు సూచించారు. వ్యాపార రంగంలో రాణించేందుకు శ్రమించాలని, దానితో ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి చూపించిన వారవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా ఎదిగి తమ ఆర్థిక స్థిగతులను మెరుగుపరుచుకోవాలని అన్నారు. ఈ ప్రాంతంలో పీపుల్స్ మెగా మార్ట్ సూపర్ మార్కెట్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. వినియోగదారులకు నాణ్యమైన నిత్యవసర సరుకులు అందించాలని, వినియోగదారుల మన్ననలు పొందాలని పీపుల్స్ మెగా మార్ట్ సూపర్ మార్కెట్ నిర్వాహకులకు సూచించారు. వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు రాజు, శ్రీకాంత్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్, స్థానిక కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్ నక్క శివలింగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండం రాజశేఖర్ రెడ్డి, దోమలపల్లి అంజయ్య, శ్రీనివాస్, ఎస్.వి.ఎస్ కన్స్ట్రక్షన్స్ అధినేత దోమలపల్లి దర్శన్, మాజీ వార్డ్ నెంబర్ కుమార్ గౌడ్, స్థానిక నాయకులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచ ఘనంగా శ్రావణమాస బోనాల జాతర



**హైదరాబాద్ పెన్ పవర్:** పాత పాల్వంచ గడియకట్టలోని శ్రీ మైసమ్మతల్లి దేవాలయంలో శ్రావణమాస బోనాల జాతర మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసము మొదటి ఆదివారం దేవాలయంలో బోనాల మహోత్సవం ఘనంగా నిర్వహిస్తుంటారు. దేవాలయం పూజారి పవన్ కుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఆదివారం తెల్లవారురుఝామునుండి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఉత్సవమూర్తులను పాత పాల్వంచలో ఊరేగించారు. ఈ ప్రత్యేక పూజల్లో డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు బోనమెత్తి, పల్లకి మోసిన పూజ నిర్వహించి, అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో వంగా రమేష్, మసనం శరత్, కోసూరి కిరణ్ కుమార్, గడదాసు వెంకట్, రౌతు మల్లేష్, బర్ల పాపారావు, అగ్నిమండల భాస్కర్, కట్టా శ్రీను, పాశం నాసరయ్య, వెలువేంటి సుబ్రహ్మణ్యం, కొండపల్లి నాగరాజు, భూపల్లి మధు, కోరుకొండ చంద్రశేఖర్, పెనుగొండ వినయ్, ముత్యాల కోటేశ్వరరావు, కిలారు సుజాత, గుగులోతు మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో కారు రాష్ డ్రైవింగ్.. చూస్తుండగా ఒక నిండు ప్రాణం బలి !




**హైదరాబాద్ పెన్ పవర్:** అతివేగం, నిర్లక్ష్యం, మద్యం మత్తు కలగలసి.. ఒక నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. మద్యం మత్తులో ఉన్న కారు డ్రైవర్, రోడ్డుపై నడుస్తూ వెళ్తున్న ఓ పాదాచారున్ని రెప్పపాటులో నిర్దాక్షిణ్యంగా కారుతో గుద్ది చంపాడు.

**వివరాల్లోకి వెళ్తే..**

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ లోని మేడ్చల్ జిల్లా జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గాజులరామారం దగ్గర.. ఒక వ్యక్తి రోడ్డుపైన నడుచుకుంటూ వెళ్తుండగా.. అటుగా వస్తున్న ఒక కారు, వేగంగా వచ్చి ఆ పాదాచారున్ని ఢీకొట్టింది. దాంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. అయితే చనిపోయిన వ్యక్తి పేరు గోపి అని, అతను సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నట్లు స్థానికులు తెలిపిన వివరాల ద్వారా తెలుస్తోంది. అయితే ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. ఈ ఘోర ప్రమాదం ఓ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపిందని, ఇంతటి ఘోరమైన ఘాతుకానికి కారణమైన మద్యం సేవించి వాహనం నడిపిన కారు డ్రైవరును మరియు మద్యం మత్తులో ఉన్న కారులోని ఇతర యువకులందరిని అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు...

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో లక్ష్మారెడ్డి పాలెం అరవిల్లు కాలనీలో పోచమ్మ తల్లి దేవాలయంలో శ్రావణ మాస బోనాల పండుగను ఘనంగా నిర్వహిం చడం జరిగింది. పెద్ద అంబర్పేట్ 9వ వార్డులో కంచర్ల సత్యనారాయణ రెడ్డి (చింటు) ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఏఐసిసి మెంబర్ నారాయణరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రావణ మాసంలో బోనాలు కాలనీ వాసులు అందరం కలిసి పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు జరిపించి అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది అని బోనాలతో వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా అన్ని ఏర్పాట్లు ఘనంగా నిర్వహించడం జరిగిం



దన్నారు. ఆ అమ్మవారి ఆశీస్సులతో అరవిల్లు కాలనీ వాసులందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం దండెం రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కాలనీ సభ్యులు, పెద్ద ఎత్తున కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఏటువంటి ఇబ్బంది లేకుండా సదుపాయాలు ఏర్పాటు చేయండి....

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రావణమాసం ఉత్సవాలకు భక్తులకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. ఆదివారం కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో 2024 శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా భక్తులకు వివిధ ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ...ఆగస్టు 05 నుండి సెప్టెంబర్ 03 వరకు జరుగుచున్న శ్రావణమాస ఉత్సవాలకు ఊరుకుందు ఈరన్న స్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుండి సోమవారం రోజు ఎక్కువగా వచ్చే భక్తులకు మౌలిక సదుపాయా లైన త్రాగునీరు, విద్యుత్, శానిటేషన్, పార్కింగ్, బారికేడ్లు, బస్సు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. భక్తులకు మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సంబంధిత



అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఉత్సవ సమయంలో ఎమ్మార్పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ముఖ్యంగా భక్తులు తలనీలాలు సమర్పించే సందర్భంలో అధిక ధరలు పెంచకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భారీ సంఖ్యలో భక్తులు వస్తున్నందున క్యూ పద్ధతిలో భక్తులకు త్వరగా దర్శనం అయ్యేటట్లుగా చర్యలు చేపట్టాలని లడ్డూ ప్రసాదాలు భక్తులకు క్యూ పద్ధతిలో అందటట్లుగా చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చేవారికి వారి వాహనాలను పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ సంబంధించిన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం మండలం తహశీల్దార్ మల్లికార్జున స్వామి , ఆదోని ఎన్నికల ఉప తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నాట్ పాసిబుల్ అనేది నా డిక్షనరీలో లేదు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజలందరి ఎదుగుదలలోనే రాష్ట్ర, దేశ భవిష్యత్ ఉందని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. వంజర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ తార్నాకలో చేపట్టిన ధర్నాకు ఈటల రాజేందర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. వంజర కులానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. తాను ఆర్థిక మంత్రి అయిన వెంటనే అన్ని కుల సంఘాలకు భవనాలు, హాస్టళ్లు ఉండాలని ప్రతిపాదించిన వ్యక్తినని చెప్పారు. 78 కులాలకు హైటెక్ సిటీ వద్ద భవనాలు ఉండాలని కోరుకున్నట్లుగా వివరించారు. కుల సంఘ భవనాలన్నీ ఆత్మ గౌరవ కేంద్రాలుగా వెలిసిల్లాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. కుల సంఘాల భవనాలను పూర్తి చేయడానికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈటల డిమాండ్ చేశారు. ప్రజా నాయకునికి సొంత విశ్వాసాలు ఉండవని, ప్రజల విశ్వాసాలను కాపాడటమే వారి కర్తవ్యమని రాజేందర్ వివరించారు. అంబేద్కర్ సూచించిన విధంగా డెవలప్మెంట్ విత్ ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ తన లక్ష్యంగా ఈటల చెప్పుకొచ్చారు. నాట్ పాసిబుల్ అనేది తన డిక్షనరీలో లేదని రాజేందర్ అన్నారు.

## భారీగా కర్ణాటక అక్రమ మద్యం పట్టివేత



**హైదరాబాద్ పెన్ పవర్:** నందవరం మండల పరిధిలోఎమ్మిగనూరు నియోజకవర్గ సర్కిల్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింహా వారి సమక్షంలో నాగలదిన్నె గ్రామ సమీపంలో బ్రిడ్జి దగ్గర నందవరం మండల ఎస్సై తిమ్మయ్య వారి సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్ణాటక రాష్ట్రం తలమారి గ్రామ నుండి గద్వాల జిల్లా ఐజ మండలం పులికల్లు గ్రామ నివాసి సుంకన్న, అదేవిధంగా నందవరం మండలం కనకవీడు గ్రామ నివాసి బోయ జయన్న వారి దగ్గర నుండి ఒక మోటార్ సెకిల్ 960 జాన్సన్స్ ఒరిజినల్ టెట్రా ప్యాకెట్లు విస్కీ 90%ఎత్రీ% స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

## మూల మహేష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు..



**హైదరాబాద్ పెన్ పవర్:** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తన చిన్ననాటి స్నేహితుడు మూల మహేష్ గౌడ్ తల్లి పుష్ప లీల నాలుగు రోజుల క్రితం మృతి చెందగా ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్, మండల ఉపాధ్యక్షులు కమ్మగాని నాగేష్ గౌడ్, కమ్మగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్, బీజేపీ కలిసి తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయి



**హైదరాబాద్ పెన్ పవర్::** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర విమర్శలు చేశారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారంటీలు అంటూ గొప్పలు చెప్పి.. అధికారంలోకి వచ్చాక అందరినీ మోసం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ఈ విషయం ప్రజల్లో సైతం జ్ఞానోదయం అయిందని తెలిపారు. అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నాయి.. ఆగష్టు నెల కూడా కానీ ఇంకా రైతుబంధు డబ్బులే రాలేదని అన్నారు. మరోవైపు రైతు భరోసా ఊసే లేదని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులను గాలికి వదిలేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలు అంటూ, జాబ్ క్యాలెండర్ అంటూ ఎన్నో బూటకపు మాటలు చెప్పారని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, యువత, మహిళలు ఇలా చెప్పుకుంటూ పోతే ఈ ప్రభుత్వం అందరినీ మోసం చేసిందని అన్నారు. బీజేపీతో కలిసి కాంగ్రెస్ రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని కీలక ఆరోపణలు చేశారు.

## గవర్నర్‌పై కేసును దర్యాప్తు చేస్తున్న ఐపీఎస్‌కు మెడల్.. దీదీ సర్కారు వివాదాస్పద నిర్ణయం



**హైదరాబాద్ పెన్ పవర్:** పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వివాదాస్పద నిర్ణయం తీసుకుంది. స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంగా నలుగురు ఐపీఎస్ అధికారులను పోలీస్ మెడల్స్‌కు మమతా బెనర్జీ సర్కారు ఎంపిక చేసింది. వారిలో కోల్‌కతా పోలీస్ డీసీపీ ఇందిరా ముఖర్జీ కూడా ఉన్నారు. ప్రత్యేకంగా ఈమె పేరు ఎందుకు చెప్పుకోవాల్సి వస్తోందంటే.. రాష్ట్ర గవర్నర్ సీవీ ఆనంద బోస్‌పై నమోదైన లైంగిక వేధింపుల ఆరోపణల కేసును ప్రస్తుతం ఇందిరా ముఖర్జీయే విచారిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తునకు ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు టీమ్‌కు ఆమె సారథ్యం వహిస్తున్నారు. తనపై తప్పుడు అభియోగాలను నమోదు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు టీమ్‌ను మమతా బెనర్జీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని గవర్నర్ ఆనంద బోస్ ఆరోపిస్తున్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న తనపై కోల్‌కతా పోలీసులు కేసు నమోదు చేయలేరని ఆయన వాదిస్తున్నారు. ఈనేపథ్యంలో దీదీ సర్కారు ప్రత్యేక ఆసక్తితో ఇందిరా ముఖర్జీకి పోలీస్ మెడల్‌ను ప్రకటించడం గమనార్హం.

# మా ఈమెయిళ్లు హ్యాకయ్యాయి, ఇది ఏ 'ఇరాన్' పనే..! డొనాల్డ్ ట్రంప్ ప్రచార బృందం

**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికాలో ఈ ఏడాది నవంబర్ లో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. దాంట్లో భాగంగానే అమెరికా మాజీ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ప్రచారంలో బిజీబిజీగా గడుపుతున్నారు. అయితే ఇంతలోనే ట్రంప్ కు చెందిన కొన్ని అంతర్గత సందేశాలు హ్యాక్ కి గురైనట్లు వార్తలు వచ్చాయి. ఈ హ్యాకింగ్ కి పాల్పడింది ఇరాన్ అని ట్రంప్ ప్రచార బృందం వెల్లడించింది. అయితే దీనికి సంబంధించిన ఎలాంటి ఋజువులను వారు అందించలేకపోయారు. అమెరికాలోని ఒహియో సెనేటర్ జేడీ వాన్స్ పై నిర్వహించిన అంతర్గత పరిశోధనతో సహా.. ప్రచార పత్రాలను ఈమెయిల్ పంపినట్లు ఓ అమెరికన్ న్యూస్ వెబ్సైట్ శనివారం తెలిపింది. ఈ నివేదికలో వాన్స్ కు చెందిన గత రికార్డులు, స్టేట్మెంట్లు సహా.. మొత్తం 271 పేజీల సమాచారం ఉన్నట్లు పొలిటికో వెబ్సైట్ పేర్కొంది. కాగా ట్రంప్ తన ఉపాధ్యక్ష అభ్యర్థిగా జేడీ వాన్స్ ను ప్రకటించిన సంగతి తెలిసిందే.అయితే 2024 అధ్యక్ష ఎన్నికల్లో జోక్యం చేసుకోవడమే ఈ పత్రాల ఉద్దేశమని ట్రంప్ ప్రచార బృందం ప్రతినిధి ఒకరు ఈ సందర్భంలో తెలిపారు.



వివరాల్లోకెళ్తే.. అమెరికా అధ్యక్ష అభ్యర్థి ప్రచారాన్ని ఇరాన్ హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్నారని.. మైక్రోసాఫ్ట్ ఒక నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక వచ్చిన ఒక రోజు తర్వాత ట్రంప్ ప్రచార బృందం నుండి ఈ ప్రకటన వచ్చింది. ఆ నివేదికలో.. మైక్రోసాఫ్ట్ థ్రెట్ అనాలసిస్ సెంటర్ (%మీూజ%) గత కొన్ని నెలలుగా ఇరాన్ కార్యకలాపాలను గమనించినట్లు తెలిపింది. అయితే ఇంత తక్కువ సమయంలో హ్యాకింగ్ చేయటం, జేడీ వాన్స్ ఎంపిక అంశాలు మొదలైనవి.. మైక్రోసాఫ్ట్ థ్రెట్ అనాలసిస్ సెంటర్ నివేదికలో వివరించిన ఈమెయిల్ కు అనుగుణంగానే ఉన్నాయని.. అందువల్లే ఈ పని చేసింది ఇరాన్ అని మేము నిర్ధారణకు వచ్చినట్లు ట్రంప్ ప్రచార ప్రతినిధి స్టీవెన్ చియుంగ్ వెల్లడించారు.

# 'భారత్' భాగస్వామ్య దేశాల బలోపేతానికి... 'తరంగ్ శక్తి'.!




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ త్రివిధ దళాల సమన్వయంతో.. భాగస్వామ్య దేశాల మధ్య పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు 'తరంగ్ శక్తి' యుద్ధ విన్యాసాలను ఆగష్టు 6 నుంచి తమిళనాడులోని సూలూరులో నిర్వహిస్తున్నారు. భారత త్రివిధ దళాల సైన్యాలు ఆర్మీ, నేవీ మరియు వాయుసేనలు కలిసి నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ విన్యాసాలకు మొత్తం 51 దేశాలకు ఆహ్వానం పంపగా.. అందులో 30 కి పైగా దేశాలు హాజరైనట్లు తెలుస్తోంది.

**మొదటి దశలో..**

తమిళనాడులో ఆగష్టు 6 నుండి 14 వరకు జరిగే ఈ విన్యాసాలకు భారత నౌకాదళం ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ మొదటి దశ విన్యాసాలు తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. దీంట్లో భాగంగా యుద్ధ నౌకలపై హెలికాప్టర్ల ల్యాండింగ్, ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్లపై మిగ్ - 29, రఫేల్ యుద్ధ విమానాల ల్యాండింగ్, ఫైరింగ్ తో పాటుగా పలు విన్యాసాలు నిర్వహిస్తోంది.

**రెండవ దశలో..**

రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో ఆగష్టు 29 నుండి సెప్టెంబర్ 12 వరకు రెండవ దశ యుద్ధ విన్యాసాలు జరగనున్నాయి. కాగా మొదటి దశ విన్యాసాల్లో.. భారత త్రివిధ దళాల అధిపతులతో పాటు ఆస్ట్రేలియా, జర్మనీ, జపాన్, కెన్యా, బంగ్లాదేశ్, నేపాల్, గినియాలకు చెందిన చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ మరియు చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.